కొంటున్న యీ పుణ్యభూమిలో రెడ్డికి జరిగిన శాస్తి అందరికీ జరిగితే ఎంత బాగుంటుంది?

హెచ్చరిక:- యువకులారా! కట్నంకొరకు వ్యక్తిత్వాలను చంపుకొని అమ్ముడుపోకండి.

(అన్నపూర్ణ - జులై, డిసంబర్ 81)

---

# 13. బ్రతుకనేర్చినవాడు

చంద్రశేఖర్ మంచివాడు. చాలచాల మంచివాడు. ఎంత మంచివాడంటే నొసటిపై కుంకుమబొట్టు ఇరువైనాల్గు గంటలూ నలగకుండా ఉంచుకొంటాడు. డ్యూటీలో ఉన్నపుడు పనిచేసే చెమటతో బొట్టుపోతుందేమోనన్న భయంతో మూతపై అద్దం అమర్చియున్న చిన్న కుంకుంభరిణి ఎప్పుడూ పాంటుజేబులో ఉంచుకొంటాడు. అతడు గొప్ప దైవభక్తుడాయె మరి, బొట్టు నలిగితే అపచారంకాదా? రోజూ పొద్దున గంటసేపూ, సాయంత్రం గంటసేపూ హరినామస్మరణతోనే గడుపుతాడు. తనవెనుక పొద్దునచేసిన పాపాలను క్షమించమని సాయంత్రం ప్రార్థనలో, చీకటి తప్పులేమైనా వుంటే క్షమించుమని ఉదయం దేవునిముందు సాష్టాంగపడి మొక్కుకుంటాడు. పక్కింటివాళ్ళకు వినవచ్చేట్టుగా లెంపలు వాయించుకొంటాడు. దేవుడు క్షమాగుణం కలవాడని అతని దృఢ నమ్మకం.

—కాలువ మల్లయ్య

దేవున్ని, మిథ్యా సిద్ధాంతాన్ని నమ్ముతాడు- కాబట్టి అతనికి అన్నీ పార్టీలు మిథ్యగానే కనబడుతాయి. అన్నీ మిథ్య అయినపుడు ఎవరికి సపోర్టుచేస్తే మాత్రమేమున్నది? అందుకే అతడు ఎన్నికలొచ్చినపుడు ఎవరికీ ఆశాభంగం కలిగించడు. అడిగినవాళ్ళందరకీ వాగ్దానాలిస్తాడు. మరి ఓటెవరికివేస్తాడంటే చెప్పడం కష్టమే. అన్నిపార్టీలవాళ్ళు తమకే వేసాడని నమ్ముతారు. మరి దేవున్ని నమ్మినోడు అబద్ధాలాడవద్దంటూరేమో? తాను మధ్యన అబద్ధాలాడేదేముంది? పలికెడివాడు తానే, పలికించెడివాడు తానే- ఐనపుడు నడుమ తనదేముంది? భగవంతుడెలా పలికిస్తే అలా పలుకుతున్నాడని మనమర్థంచేసుకోవాలి. భగవంతుడతనితో ఎవరుగెలిస్తే వాళ్ళకు జైకొట్టిస్తాడు. కమ్యూనిస్టు గెలిచినపుడు జై కమ్యూనిజం అంటూ, ఆ నాయకునికున్న సామర్థ్యాన్ని, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని, ధైర్యసాహసాలను అద్భుతం— అమోఘం అంటూ తన వాక్చాతుర్యంతో కీర్తిస్తాడు. అలాగే కాంగ్రెసువాళ్లు గెల్చినా, ఇంకెవరుగెల్చినా తానే వాళ్ళ నిజమైన మద్దతుదారుడుగా నమ్మించి పనులు నెరవేర్చుకుంటాడు.

మన పూర్వులు చెప్పిన చతుర్విధ పురుషార్థాలైన ధర్మార్థకామమోక్షాలలో వాళ్ళేది ముఖ్యమన్నా తాను మాత్రం అర్థానికే ప్రథమస్థానమిస్తాడు. అర్థముంటే మిగతా మూడు వాటంతటవే లభిస్తాయని అతని నమ్మకం. అందుకే అతనికి డబ్బువిషయంలో స్వపరభేదమనలే ఉండదు. బంధువులను,

శత్రులను,మిత్రులను అందరినీ సమానంగానే చూస్తాడు తన కెప్పుడైనా హైద్రాబాదుగాని, ఢిల్లీ గాని వెళ్ళే పనిబడ్డపుడు కనీసం ప్రయాణ చార్జీలు మిగుల్చుకోవాలనీ, అతనికుం టుంది. అందుకై అతడు చిన్న ప్లాన్ వేస్తాడు. హైద్రాబాదు లో ఈ వస్తువు, ఢిల్లీలో అవస్తువు చాల చౌకగా దొరుకుతా యని తన మిత్రుల నుబ్బించి, వాళ్ళకవసరమున్న వస్తువుల జాబితా, డబ్బు తీసికొంటాడు. అందులోనుండి ఏదో కొంత న్యాయసమ్మతమైనంత పైనున్న భగవంతుడు కోపానికి రాకుండా ఉండేంత మాత్రమే మిగుల్చుకుంటాడు. ప్రాణ మిత్రునికయినా సరే- ఈమినహాయింపు ఉండటానికి వీల్లేదు' అది అతని ప్రిన్సిపుల్ కే వ్యతిరేకం మరి. మిత్రులెవరికైనా అవసరంపడి డబ్బడిగితే తనదగ్గరున్నా లేదని, భగవంతుని పైన ఒట్టుబెట్టుకొని తనదగ్గరున్నదే మందవద్ద తెచ్చానని చెప్పి 40, 50 శాతం వడ్డీకి అప్పిస్తాడు. తనకు డబ్బవసర మున్నపుడు మాత్రం మిత్రులను ఎన్నో విధాలుగా ఉబ్బించి పొగిడి, కరిగించి వేలకొలది డబ్బును మిత్తి లేకుండానే తీసికొంటాడు.

మానవత్వమంటే అతనికి చాల ప్రేమ. మానవులంతా దేవుని బిడ్డలేననీ అతని గాఢ నమ్మకం. ఎవరైనా ఒక బిచ్చ గత్తె అతి దీనపరిస్థితిలో ఎదురైతే ఒక్కపైసాకూడ ఇవ్వడు. ఎవరి నొసటి రాతనుబట్టి వాళ్ళకు జరుగుతుంది. అనారాయణ మూర్తే ఎత్తుకోవాలె కాని తనలాటివాళ్ళేంచేస్తారు? వాళ్ళ



—కాలువ మల్లయ్య

బీదరికానికి, దీనత్వానికి వాళ్ల పూర్వజన్మ పాపాలే కారణమై నపుడు మనం సాయం చేస్తే మాత్రి మేముంటుందంటాడు. ఇదేసూత్రం తన తల్లిదండ్రులు, తమ్ముల విషయంలోకూడ పాటిస్తాడు. తనకుద్యోగం, మంచి స్థితిలో ఉన్నా తలిదండ్రు లన, చదువుకొంటున్న తమ్ములను ఏమాత్రం చూడడు. నీవు మంచి పొజిషన్‌లో ఉన్నావుగా, వాళ్ళ నాదుకుంటేమి టుంటే నేను చూసేదేముంది? చూసేవాడు వేరే వున్నాడనీ వేదాంతం మాట్లాడుతాడు.

వినయవిధేయత లాతని సొమ్ము. పైకి రావడానికి అఫీసర్లకు చాల ఒబిడియెంట్‌గా ఉండాలని అయన వాదం. పైవారిని గౌరవిస్తే చాలు- వ్యక్తికి ఒబిడియెంట్‌గ ఉండే కంటె ఉద్యోగం చేస్తున్న సంస్థకు ఒబిడియెంటుగా ఉండా లన్న వాదనను అతను ససేమ్రే అంగీకరించడు. సంస్థ నెవరడి గారు పైనున్న అధికారికి చంచాగొట్టయినా పైకి రావాల న్నదే అతని ఉద్దేశ్యం. అందుకే అతడు పైవాళ్ళేదిచెప్పినా తిట్టినా కిక్కురుమనడు అలాగే తన కిందివాళ్ళుకూడా ఉండా లంటాడు. తన క్రింది ఉద్యోగుల్లో కొందరు ఎంత ఇంటల్లి జెంటు ఐనా తాను చెప్పిన చెత్తనంతా కిక్కురుమనకుండా విన్నవాడే మంచివాడు. తాను పచ్చి అబద్ధాలు చెప్పినా వినాల్సిందే. ఆర్గ్యుమెంటు చేస్తినోని జీవితం పాడుచేయడా నికైనా చంద్రశేఖర్ వెనుకాడడు. అందుకే అతడు రెండు సూత్రాలను పాటిస్తాడు- క్రింది వారికి బోధిస్తాడు.

Intelligent, hard working but argumentative అయితే అతని పని గోవిందా అంటాడు. అలాగే You don't do anything but pretend as if you are doing something when big officers come' అని కూడా భావిస్తాడు. అతడు తన ప్రమోషన్‌కొరకు రోజూ పై ఆఫీసర్ ఇంటికెళ్ళి అతని చెవులు పగిలేట్టుగా సుత్తి కొట్టేవాడనీ, అతడు తిట్టిన తిట్లన్నీ ఎంతో సహనంతో భరించేవాడనీ, అవసరమైతే షాపింగ్‌సెంటర్‌నుండి కిరోసిన్ లాంటివి మోసుకుపోయి ఇంట్లో ఇచ్చేవాడనీ, లోకులు పలుగాకులు అనుకొంటారు. ఆపై ఆఫీసర్ మంచివాడేయైనా ఇతని సుత్తిని భరించలేకనే అతనికి ప్రమోషన్ ఇవ్వాలని లేకున్నా ఇచ్చాడని లోకులనుకొంటారు. ఇవన్నీ ఎవరన్నా అతనితో అన్నపుడు పైకి రావలసిన వాడిలాంటివన్నీ పట్టించుకోవద్దనీ, ఒక చెవినుంచి విని, మరొక చెవినుంచి వదలిపెట్టాలనీ అంటుంటాడు.

ఎన్నడూ భార్యనుకూడ ఎంతో రభసైతే తప్ప, తల్లిగారింటినుండి చీరలాంటి పారితోషికాలు తెస్తే తప్ప వాళ్ళింటికి పంపని చంద్రశేఖర్- అత్త సీరియస్‌గా ఉందన్న ఉత్తరం రాగానే నానా హడావిడిగా భార్యను వెంటదీసికొని అత్తగారింటి కెళ్ళాడు. అతనికి తెలుసు- అత్త ఈసారి తప్పకుండా టపా కడుతుందని. తాను పోకుంటే అత్తపై ఉన్న బంగారంలో తన పాలు వస్తుందో రాదోనని పోయాడు. చంద్రశేఖర్ అతని భార్య పోయేసరికి కొన ఊపిరితోనున్న

ఆ వృద్ధురాలు మరణించింది. అంత్యక్రియల కార్యక్రమాన్ని బావమరదులు చిన్నవాళ్ళవడంవల్ల తానే పైన వేసుకొని ముగించాడు. తెల్లవారింది- అతని కన్నంతా అత్తగారిపైని బంగారంపైనే. తోడల్లుళ్ళ నిద్దరిని పిలిచాడు. తన భార్యను, మరదళ్ళనుకూడా పిలిచాడు.

"అత్తగారిపైన బంగారం ఎంతుందంటారు?" అని అడిగాడు తోడల్లున్ని.

"ఇప్పుడా ప్రసక్తెందుకండీ? ఒక దిక్కు ఇంట్లో ఏడ్పులే తగ్గలేదు. అప్పుడే బంగారం పంపకాలా" అన్నాడతడు.

"అదికాదోయ్, అది ఎప్పుడైనా ఆడబిడ్డకు చెందాల్సిందేకదా ?" అన్నాడు లౌక్యంగా.

"ఏమండీ మీరు మరీను. మనకేమైందని ఇపుడా బంగారం కావాలంటున్నారు? తమ్ములు చిన్నవాళ్లు. అది వాళ్ళకే ఉండనీయండి" అన్నది చంద్రశేఖర్ భార్య.

ఆమె మాటల కామెవైపు ఉరిమిచూసాడు శేఖర్.

"ఇక్కడ బంగారాని కాసించికాదు నేననేది- హిందూ సాంప్రదాయం ప్రకారం తల్లిపైనున్న సొమ్ము బిడ్డలకే చెందుతుంది. అలా చేయకుంటే తల్లి ఆత్మ క్షోభిస్తుంది" అన్నాడు తనకు బంగారంమీాద ఆశేలేనట్టు. అత్తగారి ఆత్మ క్షోభించకుండా తాను బంగారం తీసికోవడానికొప్పుకున్నట్టు

"చదువుకున్న మీరూ అదేమాటలంటారేమిటుండీ! మనకేం బాగానే ఉన్నాంకదా! చిన్న పిల్లలు, వాళ్ళకింకా

పెళ్ళికాలేదు. సంసారమంటే తెలియదు. వాళ్లనే ఉంచుకో నియ్యండి బంగారం" అన్నాడు మూడో అల్లుడు.

"తన కిద్దరినుండీ, భార్యనుండీకూడ చుక్కెదురయ్యే సరికి దిక్కుతోచలేదు చంద్రశేఖర్ కి. ఐనా ఇద్దరు మరదళ్ళ సపోర్టు తీసికొని వాదించి, తుదకు గొడవచేసి, పూర్తిగాకా కున్నా ఒక తులం బంగారం తీసికొని వెళ్లిపోయారు.

చంద్రశేఖర్ దంపతులు అన్ని కార్యక్రమాలు ముగి సింతర్వాత చంద్రశేఖర్ కు మనసు మనసులో ఉండడంలేదు. ఎంత డబ్బు సంపాదించినా తృప్తి కలగడంలేదు. దుకాణం ఒకరిద్వారా తెరిపించి, చిట్టీలద్వారా, మిత్రులకిచ్చి ఎన్ని విధాలుగా సంపాదించినా తృప్తి కలగడంలేదు. అందుక్కా రణం తన స్నేహితుడు వీడియో తెచ్చి రోజూ దాదాపు ఆరే డువందలు సంపాదించడమే. ఎలాగైనాసరే, తానుగూడా వీడియోతెచ్చి రెండుచేతులా సంపాదించాలని నిర్ణయించు కొన్నాడు. జ్యోతిష్కునితో మంచి ముహూర్తం చూయించి అతడు చెప్పిన ముహూర్తంలో శివ విష్ణువుల నిద్దర్ని సంతృ ప్తి పరచడానికి అడ్డం, నిలువు నామాలు పెట్టుకొని వీడియో ప్రారంభించాడు. కొన్నిరోజులు బాగానే నడిచింది. సగం వరకు వీడియో ధర వచ్చింది. వీడియోలు చాలామంది తేవడంవల్ల గిరాకి తగ్గింది. చంద్రశేఖర్ కుడితిలపడ్డ ఎలు కలా కొట్టుకుంటున్నాడు. ఏంచేయాలో తోచడంలేదు. ఆలోచించగా_ఆలోచించగా అతనికి ఒకటే ఉపాయంతోచింది.

—కాలువ మల్లయ్య

బ్లూ ఫిల్ములు నడిపించందే నడిచే స్థితిలేదు. కాని దైవభక్తు డైన తాను బ్లూ ఫిల్ములు నడపడమా! అనుకొన్నాడు. అత నికి రకీమని పురాణాలు జ్ఞాపకమొచ్చాయి. పురాణ పురు షుడు కృష్ణ భగవాన్ లీలలు బ్లూఫిల్ములకంటే తక్కువయా? మహాకవులు వ్రాసిన శృంగార గ్రంథాలలో సెక్సులేదా? అంతటి మహామహులే వ్రాయగా లేంది తనకేంటి- అని తనకు తాను తృప్తిపడ్డాడు. బ్లూఫిల్ములు నడిపించడంమొదలు పెట్టాడు. డబ్బు బాగానే వస్తుంది. భగవంతుడే తనకీ బుద్ధి పుట్టించినందుకు అతనికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.

అంతా మిథ్యా అని భావించే చంద్రశేఖర్ బ్లూఫిల్ముల ద్వారా బాగానే గడిస్తున్నాడు. కాని అక్కడున్న ఎస్. ఐ. ఈ బ్లూ ఫిల్ములను మిథ్యగా భావించలేదు. పైకి అతనికి ఎవరో గిట్టనివాళ్ళనుండి రెండుసార్లు కంప్లెయింటైంది. బ్లూ ఫిల్మ నడుస్తుండగా చంద్రశేఖర్‌ను మరియు ప్రేక్షకు లను అరెస్టుచేసి పోలీసుస్టేషన్ తీసికెళ్లాడు. ప్రేక్షకులను ఎని మిది గంటల తర్వాత వదలిపెట్టాడు. మన మిథ్యావాది భగ వంతుడే తనను ఎస్. ఐ. బారినుండి తప్పిస్తాడనుకొన్నాడు. కాని అది జరుగలేదు. ఎస్. ఐ. తో డబ్బు ఒప్పందం చేసుకో వాలని ప్రయత్నించాడు- కాని అది ఫలించలేదు. పాపమా మిథ్యావాది కిప్పుడేంచేయాలో తోచలేదు. ఆ ఎస్.ఐ. మారా లని మూడుపూటలా భగవంతుని ప్రార్థిస్తున్నాడు. *

(చిత్రికలో ప్రచురితము)